



ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

నాడు అభివృద్ధి..నేడు విలీనం..!



ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టం చేయడంలో భాగంగా పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు నిధులను మంజూరు చేస్తోంది. ఇప్పటికే రెండు విడతల్లో పలు అభివృద్ధి పనులనూ చేపట్టారు. నాడు-నేడు అభివృద్ధి పనులను ఇలా ఉంచితే నూతన విద్యావిధానం పేరుతో తీసుకొస్తున్న కొత్త సంస్కరణలు పాఠశాలల మనుగడకే ప్రమాదాన్ని తెచ్చి పెడుతున్నాయి. నూతన విధ్యావిధానానికి అనుగుణంగా ఇప్పటికే పలు పాఠశాలలను ప్రభుత్వం విలీనం చేసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలు విలీనం పేరుతో మూతబడ్డాయి. నాడు-నేడు ద్వారా అభివృద్ధి చేసిన పాఠశాలలు కూడా విలీనం కావడంతో ఆ తరగతి గదులన్నీ ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. అభివద్ధి పేరుతో ప్రభుత్వం ఖర్చు చేసిన ప్రజాధనం వథా అయ్యింది.

- ◆ విద్యార్థులు లేరన్న సాకుతో మూత దిశగా ప్రభుత్వ పాఠశాలలు
- ◆ నిరుపయోగంగా మారుతున్న తరగతి గదులు
- ◆ విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో జరగని అభివృద్ధి

ప్రజాశక్తి-చిలమత్తూరు

వైసిపి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మున్సిపాల్టీలతో పాటు, ఆయా గ్రామాల్లో పాఠశాలల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ నిధులతో నిర్మాణ పనులనూ పూర్తి చేశారు. పనుల అనంతరం ఆర్భాటంగా ప్రజాప్రతినిధులు వాటిని ప్రారంభించారు. ఇంతవరకు బాగానే ఉన్నా, విలీనం అంశం రాగానే కొత్త కష్టాలు వచ్చాయి. అన్ని వసతులతో పాఠశాల ఉన్నా, అది వేరే పాఠశాలలో విలీనం కావడంతో నిధులన్నీ బూడిదలో పోసిన పన్నీరుగా మారాయి. విలీనం అయిన పాఠశాలలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే ప్రభుత్వ నిర్ణయం ఎంత తెలివితక్కువగా ఉందో ఇట్టే అర్థం అవుతోంది. చిలమత్తూరు మండలంలో మొదట విడతలో సోమగట్ట ప్రాథమిక పాఠశాలకు రూ.12.67 లక్షలు, చిలమత్తూరు ప్రాథమిక పాఠశాలలో రూ.19 లక్షలతో నాడు-నేడు కింద అభివృద్ధి పనులు చేశారు. ఈ పనులు జరిగే సమయంలో సోమగట్ట పాఠశాలలో 56 మంది విద్యార్థులు ఉన్నారు. నూతన విద్యావిధానం అమల్లోకి రావడంతో ఈ పాఠశాలలోని 3,4,5 తరగతులు పక్క పాఠశాలలోకి విలీనం అయ్యారు. ఇక్కడున్న విద్యార్థులు వేరే పాఠశాలలకు వెళ్లడంతో సోమగట్ట పాఠశాలలో ప్రస్తుతం 20 మంది విద్యార్థులే మిగిలారు. చిలమత్తూరు ప్రాథమిక పాఠశాలలో 111 మందికి గాను విలీనం అనంతరం 37 మంది మిగిలారు. ఇక్కడ విద్యార్థులు తక్కువగా ఉన్నారన్న కారణంతో ఈ పాఠశాలలను మూసివేత దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

అవగాహన రాహిత్యమేనా.?

నాడు-నేడు పనులు, విలీనం అంశాలను పరిశీలిస్తే అధికారుల అవగాహన రాహిత్యమా.? ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలా..? అన్న అనుమానాలు వ్యక్తం అవుతాయి. చిలమత్తూరు మండల వ్యాప్తంగా రెండవ విడతలో ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీలతో కలుపుకుని 30 పాఠశాలను ఎంపిక చేశారు. ఇందులో గాడ్రాళ్లపల్లి ప్రాథమిక పాఠశాల, చిలమత్తూరు బీసి కాలనీలోని పాఠశాలలను రెండవ విడతలో నాడు-నేడు కోసం ఎంపిక చేశారు. విద్యాశాఖ అధికారుల తెలిపిన వివరాల మేరకు ఎంపిక చేసే సమయంలో గాడ్రాళ్లపల్లిలో 26 మంది విద్యార్థులు ఉన్నారు. ఇందులోని 3,4,5 తరగతుల విద్యార్థులను చిలమత్తూరు హైస్కూల్‌లో విలీనం చేయడంతో ఆ సంఖ్య 11కు పడిపోయింది. అప్పటికే ప్రభుత్వం ఈ పాఠశాలలో నాడు-నేడు కింద రూ.12 లక్షలతో అభివృద్ధి పనులను చేసింది. ఇక చిలమత్తూరు బీసీ కాలనీలోని పాఠశాల ఎంపిక సమయంలో 37 మంది ఉండగా 3,4,5 తరగతులను చిలమత్తూరు హైస్కూల్‌లో విలీనం చేయడంతో ప్రస్తుతం ఆ పాఠశాలలో 11 మంది విద్యార్థులే మిగిలారు. ఈ పాఠశాల అభివృద్ధికి రూ.12 లక్షలతో పనులు జరిగాయి. విలీనం అనంతరం విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో వచ్చే సంవత్సరం చిలమత్తూరు బీసీ కాలనీలోని పాఠశాల ఉంటుందా.? ఉండదా..? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది.

అభివృద్ధి చేయాల్సిన పాఠశాలను గాలికి వదిలేసి...

నాడు-నేడు ద్వారా అభివృద్ధి చేయాల్సిన పాఠశాలల ఎంపిక విషయంలో అధికారులు సరైన ప్రణాళికతో ముందుకెళ్లలేదనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన పాఠశాలలను వదిలేసి, విలీనం అయ్యే పాఠశాలల్లో పనులు చేసి నిధులను వృథా చేశారు. చిలమత్తూరు మండల పరిధిలోని వీరాపురం పంచాయతీలో ఉన్న వెంకటాపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంది. మొదట విడత నాడు-నేడులో ఎంపిక చేసి గ్రామంలో ఉన్న పాఠశాలకు మరమతులు చేశారు. అయితే ఇక్కడ తరగతి గదులు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేవు. దీంతో లక్ష్మీపురం సమీపంలో దాతలు, ఎంపిపి పురుషోత్తమ రెడ్డి సహకారంతో అదనపు గదులు నిర్మించారు. ఈ పాఠశాలలో 6,7,8 తరగతులలో 90 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాలను వచ్చే ఏడాది జిల్లా పరిషత్తు పాఠశాలగా మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. పెరిగిన విద్యార్థుల సంఖ్య రిత్యా విద్యాశాఖ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేసేందుకు యోచిస్తుంది. విద్యార్థులు ఎక్కువగా ఉన్న ఇలాంటి పాఠశాలను రెండోవిడత నాడు-నేడుకు ఎంపిక చేయకపోవడం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంకు అద్దంపడుతోంది. ఇలా పలు ప్రభుత్వ పాఠశాలలు నాడు-నేడు, విలీనం రెండు విధాలుగా నష్టపోతున్నాయి. నూతన విద్యావిధానం పేరుతో పాఠశాలలను మూసి వేయకుండా అన్నింటిలోనూ అభివృద్ధి చేసి ప్రభుత్వ విద్యను మరింత పటిష్టం చేసే దిశగా అటు ప్రభుత్వం, ఇటు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.




దాతల సహకారంతో నిర్మించిన వెంకటాపురం మండల ప్రాథమికోన్నత పాఠశాల



రెండవ విడతలో నాడు-నేడుకు ఎంపికైన చిలమత్తూరు బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల

నేడు వేమన జయంతి ఉత్సవాలు

- ◆ సిద్ధమైన కటారుపల్లి గ్రామం
- ◆ హాజరుకానున్న మంత్రి రోజా



ప్రజాశక్తి-గాండ్లపెంట

తెలుగు సమాజానికి తన పద్యాల ద్వారా వెలుగులు నింపిన వేమనకు కొండంత వెలుగును ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జనవరి 19వ తేదీన వేమన జయంతిని రాష్ట్ర పండుగగా జరపాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా, గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలో ఉన్న వేమన సమాధి ప్రాంతంలో వేమన జయంతి ఉత్సవాల ప్రారంభ రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు గురువారం నాడు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9గంటలకు కటారుపల్లి గ్రామంలో వేమన సమాధి వద్ద జరిగే వేమన జయంతి ఉత్సవాలను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతి శాఖ మంత్రి ఆర్‌కె.రోజా, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషచరణ్‌శ్రీ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించనున్నారు. వీరితో పాటు కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు డా॥పివి.సిద్ధారెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్‌తో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఇతర శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, అధికారులు హాజరు కానున్నారు. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలందరూ వేమన సమాధిని దర్శించుకోనున్నారు. తరువాత కటారుపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకుని అక్కడ జరిగే సభలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ఇప్పటికే శ్రీ సత్యసాయి జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

కటారుపల్లిలో గురువారం జరగనున్న శ్రీ యోగి వేమన జయంతి ఉత్సవాల ఏర్పాట్లను కలెక్టర్ బసంత్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతం అయ్యే విధంగా అన్ని చర్యలూ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ మేనేజర్ నాగేశ్వర్ రెడ్డి, డివిఎం చంద్రమౌళి, టూరిజం శాఖ ఈఈ ఈశ్వరప్ప, తహశీల్దార్ రవి, ఎంపీడీవో డి.అంజినప్ప, ఎంపిపి తాత జగన్మోహన్, వైసీపీ మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కె.భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖాద్రీశుడిని దర్శించనున్న మంత్రి రోజా

కదిరి టౌన్ : పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామినిఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కె. రోజా గురువారం సందర్శించనున్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు ఆలయ సహాయ కమిషనర్ పట్టం గురు ప్రసాద్, ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొంటారని వారు చెప్పారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టి కృషి : కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులందరూ పని చేయాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పోలీస్, రవాణా, మెడికల్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ తదితరుల అధికారులతో రోడ్డు భద్రత సమావేశం నిర్వహించారు. ప్రమాదాల నివారణకు అధికారులకు దిశా దశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 24 వరకు వారం రోజులపాటు రవాణా శాఖ ఆధ్వర్యంలో భద్రత వారోత్సవాలు జరుగుతాయని వాటిని విజయవంతం చేయాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు, కళాశాల యజమాన్యం ప్రమాదాల నివారణకు పూర్తి బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందన్నారు. భద్రత లోపాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలన్నారు. జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బి ఇంజనీరింగ్ తదితర అధికారులతో ఒక కమిటీని వేయాలన్నారు. ప్రమాద స్థలాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల్లో ఇరుక్కున్న క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రికి తరలించే వారికి 5 వేల ప్రోత్సాహక బహుమతులు అందజేయాలన్నారు. గత డిసెంబర్ నెలలో మొత్తం 44 ప్రమాదాలు జరగగా అందులో 30 మంది మృతి చెందారని, 71 మంది గాయపడ్డారని రవాణా శాఖ నివేదిక వల్ల తెలిసిందన్నారు. రోడ్డు భద్రతపై, ప్రమాదాల నివారణపై నిబంధనలు పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి రామకృష్ణ ప్రసాద్, డిటిసి కరుణ సాగర్ రెడ్డి, డిఎంహెచ్‌ఒ కృష్ణారెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ సంజీవయ్య, ఆర్‌టిసి డిఎం వినయతుల్లా, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

సిఐటియు జాతీయ మహాసభల్లో జిల్లా నేతలు

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) అఖిల భారత 17వ మహాసభ బుధవారం కర్నాటక రాజధాని బెంగుళూరు పట్టణంలోని ప్యాలెస్‌గ్రౌండ్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. దేశం నలమూలల నుంచి సిఐటియు ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన సిఐటియు నాయకులూ పాల్గొన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎస్.నాగేంద్రకుమార్, ఈఎస్.వెంకటేష్, నాగమణి, నూర్‌మహ్మద్ పాల్గొన్నారు.



సిఐటియు జాతీయ మహాసభల్లో పాల్గొన్న సిఐటియు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా నాయకులు

విగ్రహ ఏర్పాటుకు రోడ్డెక్కిన నాయకులు



ఆందోళన చేస్తున్న బలిజ సంఘం నాయకులు

హిందూపురం: పట్టణంలోని గురునాథ్ సర్కిల్ సమీపంలో శ్రీకృష్ణదేవారాయ విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేస్తు బలిజ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బలిజలు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యలయం ముందు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులకు వ్యతిరేకంగా నినదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పట్టణంలో గురునాథ్ సర్కిల్ సమీపంలో శ్రీకృష్ణదేవారాయ విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని గతంలోనే మున్సిపల్ అధికారులకు కోరామన్నారు. ఫిబ్రవరి నెలలో శ్రీకృష్ణదేవారాయ జయంతిని పురష్కరించుకుని విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి స్థలాన్ని ఎంపిక చేసి, మంగళవారం పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే అధికారులు పనులను అడ్డుకున్నారన్నారు. నిబంధనలు అనుసరించి, విగ్రహ ఏర్పాటకు అనుమతులు కోరుతున్నప్పటికి అనుమతులు ఇవ్వాకుండా ఒక వర్గాన్ని అణచి వేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో సిఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో అక్కడికి చేరుకుని, ఆందోళన కారులకు నచ్చజెప్పారు. మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేక పోవడంతో మున్సిపల్ వైస్‌చైర్మేన్లు జబివుల్లా, బలరామిరెడ్డి అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రెండు, మూడు రోజుల్లో కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, విగ్రహ ఏర్పాటకు అనుమతులు మంజూరు చేస్తు అమోదం తెలిపిన పత్రాన్ని అందిస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘ నాయకులు అకుల ఉమేష్, రాయల్ గోపాల్, విజయ గోపాల్, వెంకటరాముడు, ఆదిశేషులు, నాగరాజు, ఆశ్వర్థ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దుకు పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్

- ◆ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి
- ◆ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి
- ◆ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం చేకూర్చే విధంగా తీసుకొచ్చిన సిపిఎస్‌ను రద్దు చేసేంత వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులను కలుపుకుని యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని యాదవ కళ్యాణమండపంలో యుటిఎఫ్ పశ్చిమ రాయలసీమ జిల్లాలు కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఓపీఎస్‌కు ప్రత్యామ్నాయం సిపిఎస్ అని చెబుతోందన్నారు. ఇది ఏమాత్రం ఆమోద యోగ్యం కాదన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్ అమలు చేయాల్సిందే అన్నారు. సిపిఎస్‌కు ప్రత్యామ్నాయం జిపిఎస్ కాదని ఓపీఎస్ మాత్రమే అన్నారు. సిపిఎస్ అంతం యుటిఎఫ్ పంతంగా పోరాడుతామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం అన్యాయంగా ఉందన్నారు. దేశంలో బెంగాల్లో ఇప్పటికీ పాత పెన్షన్ విధానమే అమలు చేస్తోందన్నారు. తాజాగా రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తున్నాయని, జార్ఖండ్, పంజాబ్ రాష్ట్రాలు తాము కూడా పాత పెన్షన్ విధానం అమలు చేయనున్నట్లు ప్రకటించాయని తెలిపారు. బిజెపి పాలిత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కూడా పాత పెన్షన్ విధానం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పాత పెన్షన్ విధానం అమలుకు ప్రయత్నించకపోవడం చాలా బాధాకరం అన్నారు. గడచిన సంవత్సర కాలం నుంచి 30 వేల ఉపాధ్యాయ పదోన్నతులు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా పదోన్నతులు ఇవ్వకపోగా వర్క్ అడ్జస్‌మెంట్ పేరుతో ఉపాధ్యాయులను వేధించడం ప్రభుత్వానికి తగదన్నారు. వెంటనే ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతలు ఇచ్చి, బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇక నూతన విద్యావిధానం పేరుతో ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని ఆపాలన్నారు. విలీనం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుకు దూరం అవుతున్నారని తెలిపారు. పాఠశాలల కుదింపు జరుగుతోందని, దీని వల్ల ఉపాధ్యాయ పోస్టులు తగ్గిపోయి పాఠశాల వ్యవస్థ కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. మార్చిలో జరిగే పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న అప్రజాస్వామ్య విధానాలను విడనాడాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన రెండు డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, నాగమణి, కోటేశ్వరప్ప, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, ఆరు జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్, జబీర్, మహేష్ బాబు, పివి.ప్రసాద్, సుధాకర్, ఎల్లప్ప, జయరాజు, గోవిందరాజులు, లింగమయ్య, నాగేంద్ర పాల్గొన్నారు.

పర్యావరణానికి పొంచి ఉన్న పెనుముప్పు

ప్రముఖ పర్యావరణవేత్త శంకర్ నారాయణ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

పర్యావరణాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్తులో పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందని గ్రీన్ భారత్ ఫౌండేషన్ చైర్మన్ శంకర్ నారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సాయి ఆరామం అతిథిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ సంస్థ గోరంట్ల, చిలమత్తూరు తదితర మండలాల్లో పర్యావరణ పరిరక్షణపై పనిచేస్తోందన్నారు. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు అయిన తాను 30 ఏళ్లుగా పర్యావరణం పై పనిచేస్తున్నానన్నారు. రాబోయే పదేళ్లలో భావితరాల వారు ప్రాణవాయువును కొనే పరిస్థితి రాకుండా అందరూ పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. ఇలాగే చెట్లను, అడవులను నాశనం చేస్తే దగ్గరలోనే పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందన్నారు. తాము జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ తో కలిశామని ఆయన 'మీ లక్ష్యం గొప్పదని తమ వంతు సహకారం అందిస్తామ'ని అన్నారన్నారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో మొక్కలు విరివిగా నాటడం, వాటి పరిరక్షణకు గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ హరిత విప్లవానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, డ్వాక్రా మహిళలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలను అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తామన్నారు. మరో ప్రముఖ పర్యావరణ పరిరక్షకుడు డాక్టరు భాస్కర్ నాయుడు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన శంకర్ నారాయణ లెక్కల మాస్టారు కాస్త మొక్కలు మాస్టారుగా మారడం అభినందనీయమన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

నంబులపూలకుంట : ప్రజాశక్తి దినపత్రిక రూపొందించిన క్యాలెండర్‌ను మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిసి నాయకులు బాలక్రిష్ణనాయుడు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, నాయకులు నారాయణస్వామి, సోమిరెడ్డి, శేఖర్ నాయుడు, సతీశ్, రామంజులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

గోరంట్ల : మండలంలోని శెట్టి చిన్నంపల్లి గ్రామంలో జెజెఎం నిధుల కింద ఏర్పాటుచేసిన శుద్ధ జల కేంద్రాన్ని ఎమ్మెల్యే శంకర్ నారాయణ బుధవారం ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాటర్‌ప్లాంట్ ప్రారంభించిన అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ శంకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, సర్పంచి అశ్వర్థరెడ్డి, ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ జయరాం నాయక్, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, గ్రామ సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

గుడిబండ : పలు ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించనున్నట్లు ఎస్ఐ మునిప్రతాప్ తెలిపారు. వేలంపాటలో వాహనాలు పొందినవారు వెంటనే ప్రభుత్వానికి వేలంపాట నగదును జీఎస్టీని చలానా రూపంలో చెల్లించి వాహనాలు పొందాలని చెప్పారు.

రోడ్డు నిబంధనలు పాటిద్దాం

బుక్కపట్నం : రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారిద్దామనిమోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రమణ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు భాగంగా బుధవారం మండల కేంద్రంలో వాహనదారులకు డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనని డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు జీవన్, గణేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, అధ్యాపకులు వెంకటకృష్ణయ్య , దస్తగిరి, ఆనంద్ కుమార్, వెంకటేశ్వర ప్రసాద్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల ఎంపిక పూర్తి

పుట్టపర్తి రూరల్ : శ్రీ సత్య సాయి జిల్లాలో ఖాళీ ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల ఉద్యోగాల ఎంపిక పూర్తి చేసినట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని లక్ష్మీ కుమారి తెలిపారు. ఈ మేరకు ఆమె బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న 30 అంగన్వాడీ కార్యకర్తలు 16 మినీ అంగన్వాడీ, కార్యకర్తలకు. 64 సహాయకుల ఖాళీలకు గాను 15 అంగన్వాడి కార్యకర్తలు, 15 మినీ అంగన్వాడి కార్యకర్తలు ,41 సహాయకుల, అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించామన్నారు. వారికి మౌఖిక పరీక్షలు నిర్వహించిన అనంతరం జిల్లా ఎంపిక కమిటీ ఎంపిక చేసిందన్నారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలు సంబంధిత సిడిపిఒ కార్యాలయాల్లో పొందుపరచామని వారికి కలవాలని తెలిపారు. ఎంపిక చేయబడిన అభ్యర్థులకు జనవరి 30 లోపు నియామకపు ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. మిగిలిన 14 అంగన్వాడీ, 1 మినీ అంగన్వాడీ, 23 సహాయకుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు ఆమె చెప్పారు.

వైసిపికి చరమగీతం : టిడిపి

మడకశిర : ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడుదామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. మండలంలోని కదిరేపల్లిలో బుధవారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, కంబాల పల్లి శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు చేపల చెరువు వేలం

గుడిబండ : మండల పరిధిలోని రాళ్లపల్లి పంచాయతీ మదిగుబ్బ చెరువులో చేపల పెంపకం కోసం గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి గోవిందప్ప, సర్పంచి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ వేలం పాటను ఇఒఆర్‌డి నాగరాజు నాయక్, సర్పంచి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు చెప్పారు.

క్షతగాత్రులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నల్లచెరువు : మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లి,కి చెందిన మహిళ కూలీలు మండల పరిధిలోని మారిశెట్టిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వీరి వస్తున్న ఆటోను ట్రిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. కూలీల్లో రాధమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలు కాగా ఆమెను కదిరి ప్రభుత్వ ఆసుపత్రి నుండి తిరుపతికి తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. క్షతగాత్రులకు తక్షణ సాయంగా రూ.15వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, టిడిపి మండల కన్వీనర్ రాజశేఖర్, తిరుపాలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

కదిరి టౌన్ : కదిరి రూరల్ మండలం, కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ, గంగనగారిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామస్వామి దేవస్థానం అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డి విరాళం అందజేశారు. ఈ మేరకు రూ.50 వేల రూపాయల విరాళాన్ని స్థానిక సర్పంచి మణికంఠ నాయక్, ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జయచంద్ర, సూరి, పెద్దకృష్ణ, వెంకటరమణ, పెద్దన్న, శ్రీనివాసులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం


ప్రమాద స్థితిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

రొద్దం : మండలంలోని దొడగట్ట గ్రామంలో విద్యుత్ నియంత్రికకు పిచ్చిమొక్కలు వ్యాపించాయి. రొద్దం హిందూపురం ప్రధాన రహదారి పక్కనే ఉన్న విద్యుత్ నియంత్రిక చుట్టూ ముళ్ళ కంపలు వ్యాపించాయి. సమీపంలోనే ప్రభుత్వ పాఠశాల ఉంది.పక్కనే పశువుల నీటితొట్టె ఉంది. దీంతో ఏదైనా ప్రమాదం జరిగితే ఎలా అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు.

సమయపాలన పాటించకపోతే చర్యలు

నంబుల పూలకుంట : సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ బసంత్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని వెలిచలమల, గౌకన పల్లి, మరికొమ్మదిన్నె సచివాలయాలను కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ఆయుష్మాన్ భారత్, ఈ శ్రమ పలు పథకాలు సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఉద్యోగులు డ్రస్‌కోడ్ పాటించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రస్‌కోడ్ పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఆరోజు వేతనం నిలుపుదల చేయాలని ఎంపిడిఒను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆదినారాయణ, తహశీల్దార్ రవి నాయక్ తో పాటు ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

భూ సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : జేసీ


అధికారులతో మాట్లాడుతున్న జేసీ చేతన్

ప్రజాశక్తి-సోమందేపల్లి

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సత్య సాయి జిల్లా జేసీ చేతన్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. మండలంలోని వీఆర్వోలు, సచివాలయ సర్వర్లతో సమావేశమయ్యారు. మండలంలో భూ సర్వే ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు. నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యాలయానికి వచ్చే రోడ్డు సక్రమంగా లేదని దానిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ మురళికృష్ణను ఆదేశించారు. కార్యాలయానికి పక్కనే అర్ధాంతరంగా నిలిచిపోయిన బీసీ హాస్టల్ భవనం గురించి విచారించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, డివిజనల్ సర్వేయర్ చిట్టీ బాబు తదితరులు పాల్గొన్నారు.

'పోలీసు మొబలైజేషన్'ను ప్రారంభించిన ఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

పుట్టపర్తి రూరల్: శ్రీ సత్య సాయి జిల్లాలో మొబిలైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ సింగ్ బుధవారం ప్రారంభించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా ఎఆర్ పోలీస్ సిబ్బందికి పుట్టపర్తి లోని పోలీస్ పరేడ్ మైదానంలో మొబిలైజేషన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బందికి కలిగే ప్రయోజనాలను వివరించారు. త్వరలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పెరేడ్ మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రతి సంవత్సరం పోలీసు వ్యవస్థలో ఎఆర్ సిబ్బందికి మొబిలైజేషన్ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా ఉందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది శ్రీ సత్య సాయి జిల్లాలో 17 నుంచి ఫిబ్రరి 2వ తేదీ వరకు 17 రోజులు పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగాల్లో చేరే ముందు తీసుకున్న శిక్షణను మరోసారి జ్ఞప్తికి చేసుకుంటూ వారి యొక్క విధుల్లో నైపుణ్యాలను మెరుగుపరుచుకుని మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేలా వారికి శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ కేవీ రామకృష్ణ ప్రసాద్, ఎఆర్ డిఎస్‌పి విజయ్ కుమార్, పుట్టపర్తి డిఎస్‌పి యశ్వంత్ కుమార్, అడ్మిన్ ఆర్ఐ టైటస్‌తో పాటు ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఎఆర్ సిబ్బంది పాల్గొన్నారు.


స్టాకును పరిశీలిస్తున్న ఎఒ నివేదిత

ఎరువుల దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి రొద్దం

ఎరువుల దుకాణాలను అధికారులు బుధవారం తనిఖీ చేశారు. ప్రజాశక్తి దినపత్రికలో ఎరువుల కోసం రైతుల అవస్థలు అనే శీర్షికన బుధవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే 113బస్తాల యూరియాను సమకూర్చారు. ఎరువుల కోసం రైతుల అవస్థలు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎరువులు ప్రైవేట్ దుకాణాలలో అందుబాటులో ఉన్నాయనికావలసిన రైతులు తీసుకువెళ్లొచ్చని సూచించారు. అదేవిధంగా మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఎఒ నివేదిత బుధవారం తనిఖీ చేశారు. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

టిడిపి రాష్ట్ర నాయకురాలు సవితమ్మ

ప్రజాశక్తి - పెనుకొండ

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గం స్థాయిలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహకా కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సవితమ్మ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడలను ప్రోత్సహించేందుకే ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు నెలరోజుల పాటు నిర్వహించే ఈ టోర్నీలో 50 టీములు పాల్గొంటున్నట్లు తెలిపారు. విజేతకు రూ 50, 116, రన్నర్‌కు రూ.30, 116 నగదు బహుమతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాధవనాయుడు, గుట్టూరు సూర్యనారాయణ, శ్రీరాములు, వెంకటరమణ, నిరుగంటి చంద్ర, గిరి, గోపాల్, బాబుల్ రెడ్డి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న సవితమ్మ

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి, ఎమ్మెల్సీ ఇక్బాల్

కదిరి టౌన్ : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్ పి స్ట్రీట్ వార్డు , రాజేంద్రప్రసాద్ స్ట్రీట్, మోహియార్ నగర్, రామకృష్ణ ధ్యాన మందిరం వీధిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు కర్నల్ నిజాం , మున్సిపల్ చైర్మన్ పరికి నజీమున్నీసాసాదిక్, వైస్ చైర్మన్ కొమ్ము గంగాదేవి శంకర్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు, ఎస్ ఎం డి ఇస్మాయిల్, టీఎం మైనుద్దీన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : వైసిపి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ ఇక్బాల్ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక చాగలేరు పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూనే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా టిడిపికి చెందిన 20 కుటుంబాలు వైసిసిలో చేరాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి,నాగరాజు, శంకర్ రెడ్డి, సర్పంచి జయలలితతో పాటు నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుప్త నిధుల తవ్వకాల ముఠా సభ్యులు అరెస్టు


అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

పుట్టపర్తి అర్బన్ : పుట్టపర్తి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని నల్లమాడ మండలం వంకరకుంట లో ఒక రైతు పొలంలో గుప్త నిధుల కోసం త్రవ్వకాలు చేపట్టిన ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ యశ్వంత్ తెలిపారు. బుధవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14న వంకర కుంటలో ఒక రైతు పొలంలో దుండగులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టారన్నారు. నల్లమాడ ఎస్ఐ కి వచ్చిన ఫిర్యాదు మేరకు నల్లమాడ సిఐ నిరంజన్ రెడ్డి డీఎస్పీ పర్యవేక్షణలో మూడు టీములుగా ఏర్పడి కేసు చేధించామన్నారు. ఖమ్మంకు చెందిన నిజాముద్దీన్, నల్లమాడకు చెందిన శివశంకర్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, శ్రీనివాసులు, విజయ్, చాంద్‌బాషా, తమిళనాడుకు చెందిన మురుగన్, సురేష్, నల్లమాడకు చెందిన నాగమణిలను అరెస్టు చేసినట్లు చెప్పారు. వారి తవ్వకాలకు వాడిన పరికరాలను నిందితుల సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇంకా కొంతమందిని అరెస్టు చేయాల్సుందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు నిజాముద్దీన్‌తో నాగమణి కలిసి తన భర్త ఎఆర్ కానిస్టేబుల్ ప్రకాష్ ను హత్య చేయడానికి కుట్ర చేసిందని ఈ విషయం కూడా తమ విచారణలో బయటపడిందని అన్నారు. ఈ కేసు తదుపరి దర్యాప్తునకు అనంతపురం పోలీసులకు బదిలీ చేసామన్నారు. తవ్వకాల కేసును చేధించిన సిఐ నిరంజన్ రెడ్డి, నల్లమాడ ఎస్ఐ వలిబాషా, ఒడిసి ఎస్ఐ గోపి కుమార్, బుక్కపట్నం, ఆమడగురు ఎస్ఐలు నరసింహులు, వెంకటరమణను ఎస్పీ ఈసందర్భంగా అభినందించారు.

వైస్ ఎంపిపి భర్త ఆత్మహత్య

కొత్తచెరువు : వైస్ ఎంపీపీ సరళ భర్త దండగల రామచంద్ర మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి బుధవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రామచంద్ర మృతి పార్టీకి తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు రెడ్డప్ప రెడ్డి, దాల్‌మిల్ సూరి, వాల్మీకి శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచార యత్నం

రొద్దం : మండలంలోని శేషాపురం గ్రామంలో బాలికపై ఓ కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. గ్రామంలో ఆరేళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన 44 సంవత్సరాల వయస్సున్న చక్రిరెడ్డి అనే వ్యక్తి అత్యాచార యత్నం చేసినట్లు బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు చెప్పారు.

యువకుడు ఆత్మహత్య

గోరంట్ల : మండలంలోని పాలసముద్రం గ్రామానికి చెందిన ప్రభాకర్ (24) అనే యువకుడు బుధవారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభాకర్ తన ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు. ప్రేమ విఫలం చెందడంతో మనస్తాపం చేసిన ప్రభాకర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు చెప్పారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని కళాజ్యోతిసర్కిల్లో బుధవారం తెల్లవారుజామ ఐచర్ వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు... పట్టణంలోని దుర్గానగర్‌కు చెందిన సత్యనారాయణ, ఆయన కుమారుడు మోహనకృష్ణ ద్విచక్రవాహనంలో స్థానిక రైల్వేస్టేషన్ వెళ్తున్నారు. కళాజ్యోతిసర్కిల్లోకి రాగానే ఎదురుగా ఐచర్ వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో సత్యనారాయణ తీవ్రంగా గాయపడ్డాడు. మోహన్‌కృష్ణకు స్వల్ప గాయాలు అయ్యాయి. సత్యనారాయణను స్థానికులు వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. డ్రైవర్ ఐచర్‌ను అక్కడే వదిలేసి పరారయ్యాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతుని కుటుంబానికి పరామర్శ


మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

కొత్తచెరువు : కొత్తచెరువు వైస్ ఎంపీపీ సరళ భర్త రామచంద్ర పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సోదరుడు శ్రీనివాసరెడ్డి, వైసిపి సిఇసి సభ్యులు సోమశేఖర్ రెడ్డి బుధవారం రామచంద్ర మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, జెడ్పీటీసీ గంగాదేవి శంకర్, వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, నాగరాజు, భాస్కర్, వెంకటరాముడు, మధు, గిరిబాబు, ఆవుల రాము తదితరులు పాల్గొన్నారు.

వారంలోపు స్వాహా చేసిన డబ్బు చెల్లిస్తా

పోలీసుల ఎదుట అంగీకరించిన సిసి

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి గుడిబండ

మండల పరిధిలోని రాళ్లపల్లి పంచాయతీ మదిగుబ్బ గ్రామంలో విజయలక్ష్మి మహిళా సంఘానికి చెందిన డబ్బులను తీసుకోవటం తప్పేనని ఈ డబ్బును వారంలోపు చెల్లిస్తానని సిసి వెంకటేష్ పోలీసుల ఎదుట బాధిత మహిళలకు చెప్పారు. సంఘంలోని ఆరు లక్షల రూపాయల నిధులను సిసి స్వాహా చేసిన వైనం, బాధిత మహిళలకు పోలీసులను ఆశ్రయించిన సంఘటనపై ప్రజాశక్తి దినపత్రికలో బుధవారం కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో సిసి వెంకటేష్ బుధవారం గుడిబండ పోలీసుస్టేషన్‌కు వచ్చారు. దీంతో ఎస్ఐ మునిప్రతాప్ బాధిత మహిళా సంఘ సభ్యులు పిలిపించారు. ఈసందర్భంగా సిసి తాను డబ్బులు తీసుకున్నట్లు అంగీకరించడాడు. తాను వాడుకున్న డబ్బును ఈనెల 24వ తేదీన మహిళా సంఘ సభ్యులకు ముట్ట చెబుతానని చెప్పాడు.

కిడ్నీవ్యాధిగ్రస్తురాలికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్


పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన షకీల అనే మహిళ కిడ్నీవ్యాధితో బాధపడుతోంది. వైద్యం చేయించుకోవటానికి ఆర్థిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతోంది. మహిళ పరిస్థితిని తెలుసుకున్న ధర్మవరం నియోజకవర్గ సామాజిక వేత్త గడ్డంరాజగోపాల్ బాధిత మహిళకు చేయూతనందించారు. తనవంతు సాయంగా షకీలా వైద్యఖర్చుల కోసం ఆమె తండ్రి ఫక్రుద్దీన్‌కు రూ.10వేలను బుధవారం అందజేశారు. దీంతో బాధితులు గడ్డం రాజగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రోగులకు పాలు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - హిందూపురం

కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు జన్మదినం సందర్భంగా బుధవారం పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమానుల్లా, జమీల్, యునూస్, రామాంజినేయులు, గంగాధరప్ప, గౌస్, నరేష్, నారాయణ స్వామి, మక్తియర్‌తో పాటు వైద్యులు ఆఫ్తాబ్, శ్రీకాంతి తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాధనకై ఉద్యమం


సోమందేపల్లిలో సంతకాలు సేకరిస్తున్న నాయకులు

హిందూపురం : నిరుపేదల సొంతింటి కల సాకారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని సిపిఐ కార్యలయంలో పట్టణ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణ నూతన కమిటిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమందేపల్లి : జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలకు రూ. 5 లక్షలు మంజూరు చేయాలని లబ్ధిదారులతో సంతకాల సేకరణ చేపట్టామనిసిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. మండలంలోని చాకర్లపల్లి గ్రామ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో నాయకులు బుధవారం పర్యటించి లబ్ధిదారులతో సంతకాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ధరలకు లబ్ధిదారులకు ఇస్తున్న రూ. 1.80 లక్షలు ఏమాత్రం సరిపోదని అన్నారు. లబ్ధిదారులకు ఆదుకోవాలన్న డిమాండ్‌తో ఫిబ్రవరి 6న కలెక్టరేట్ల వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ కార్యదర్శి శ్రీరాములు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుల్లాయప్ప, మండల నాయకులు వెంకటేష్, చాందు, రాఘవ, అల్లా బాకాష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : రాష్ట్రంలో పేదలు నిర్మిస్తున్న జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, ఏపీ చేనేత కార్మికసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జింకాచలపతి డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో సీపీఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీ వరకు జరిగే సీపీఐ పోరుబాటకు సంబంధించిన గోడపత్రికలను బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, చేనేత తాలూకా కార్మికసంఘం అధ్యక్షకార్యదర్శులు వెంకటస్వామి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కదిరిలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న నాయకులు





గోరంట్ల, ఓడిసి మండలాల్లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు

చిరస్మరణీయుడు ఎన్‌టిఆర్

కదిరి టౌన్: ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బుధవారం కదిరి మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య వసతి మందిరంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు . ఈ రక్తదాన శిబిరంలో కదిరి నియోజకవర్గ పరిధిలోని మండలాల నుంచి టీడీపీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్ బాబు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు బాబ్జాన్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గంగయ్య నాయుడు, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ బాబు, కౌన్సిలర్లు ఆల్ఫాముస్తఫా, సుధారాణి, మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్ భాను, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, మహిళఅధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, లీలావతి, తులసి,చంద్రశేఖర్ నాయుడు వాల్మీకి చంద్ర, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల : మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతిని టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలో బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి హిందూపురం పార్లమెంటు టిడిపి కార్యదర్శి నరసింహులు, జిల్లా కార్యదర్శి వేణు, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, ఫిరోజ్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ : గుడిబండలో ఎన్టీఆర్ వర్ధంతిని టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మదనకుంటప్ప, మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ శివకుమార్, పురుషోత్తం, రాజన్న. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మండల పరిధిలోని కొండకమర్ల అల్లాపల్లి తదితర గ్రామాలలో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, షాను, ఆరిఫ్ ఖాన్, నిజాం, బోయపల్లి శివారెడ్డి, సోది నాగరాజు, షబ్బీర్ అహ్మద్ మహిళా అధ్యక్షురాలు వైదేహి, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీ రామారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ బషీర్ మాజీ ఎంపీపీ మాబుసాబ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు అంజనప్ప, లక్ష్మీపతి నాయుడు, వేణుగోపాల్, గుత్తా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు :కొత్తచెరువులో టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బుక్కపట్నం రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, నాయకులు వైవి మురళి, వెంకటరమణప్ప తదితరులు పాల్గొన్నారు

తనకల్లు : టిడిపి నాయకులు, కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ కూడలిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కదిరి పట్టణంలోని తేరుబజార్లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి, కుంచె నాగేంద్రప్రసాద్, శంకర్ నాయుడు, సోంపాల్యం నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్ రెడ్డి, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షురాలు యశోద రాయుడు, తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్ , నాయకులు కాయగూరల చంద్ర , బాలు , వెంకట రాముడు, సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు మడకశిర పట్టణంలో బుధవారం నిర్వహించారు .ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తర్, పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కల్లుమరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో తెలుగుదేశం కన్వీనర్ సిద్ద లింగప్ప ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నీరుగంటి చంద్ర, భాను కీర్తి, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కనగాన పల్లి : మండల పరిధిలోని ముక్తాపురం గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతిని నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి మండల కన్వనర్ యాతం పోతలయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమములో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామకృష్టప్ప, చిన్న వెంకటరాముడు, రొద్దం నరసింహులు, సుబ్బరత్నమ్మ, కురుబ కష్ణమూర్తి, చిన్నప్పయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం : మండలంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, మాజీ జెడ్పిటిసి రత్నమ్మ నరసింహా మూర్తి మాజీ మండల కన్వీనర్ద్ శివరుద్రప్ప, మండల కన్వీనర్ గణేష్, మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి, మీనాక్షి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

పుట్టపర్తి అర్బన్: ఎన్ టి ఆర్ ఆశయాలను కొనసాగిస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రత్నప్ప చౌదరి, బొమ్మయ్య, మహమ్మద్ రఫీ, సామకోటి ఆదినారాయణ, అంబులెన్స్ రమేష్ తో పాటు ఆరు మండలాల కన్వీనర్లు, పార్టీ అనుబంధ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణం లోని ఎన్టీఆర్, కొత్తపేట, పల్లవీథియోటర్ సర్కిల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు హలమాలలు వేసి నివాళులరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వాస్పత్రి వద్ద ఉన్న అన్న క్యాంటిన్ వద్ద పేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు కమతంకాటమయ్య, పణికుమార్, బోయరవిచంద్ర, పురుషోత్తం గౌడ్, చింతపులుసు పెద్దన్న, పరిశేసుదాకర్, గొట్లూరుశిన , భీమనేని ప్రసాద్‌నాయుడు. రాంపురంశీన, అంబటివనత్, పఠాన్ బాబు ఖాన్, బొట్టుకిష్ట తదితరులు పాల్గొన్నారు. తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ ఆద్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తొగటఅనిల్, కుణుతూరు అశోక్, హేమరాజు పాల్గొన్నారు. అదేవిధంగా ఎన్బీకే ఫ్యాన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


బత్తలపల్లి : మండలకేంద్రంలో టిడిపి నాయకులు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక ఆర్డీటి ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, సుబ్బరాయుడు, సురేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో పాత పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి స్థానిక టీడిపి నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి, కొడికొండ బాలాజీ, అశ్వర్థప్ప, గంగప్ప, ఐ టిడిపి నాగరాజు, విశ్వనాథ్‌రెడ్డి, గంగప్ప, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని గురునాథ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, సూగూరు, సూరప్ప కట్ట వద్ద ఉన్నా ఎన్టీఆర్ విగ్రహాలకు పాలాబిషేకం చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బాలకృష్ణ నివాసం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 125 మంది రక్తదానం చేశారు. మిట్టమీదపల్లి వద్ద మాజీ సర్పంచు రాము, తూమకుంట వద్ద చెక్కీరప్పల ఆద్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్‌కుమార్, సీనియర్ నాయకులు నాగరాజు, రాష్ట్ర నాయకులు కొల్లకుంట అంజినప్ప, ఆర్ఎంఎస్ షఫివుల్లా, అనిల్ కుమార్, అశ్వర్థ రెడ్డి, జయప్ప, రంగారెడ్డి, మీడియా కో ఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శి కె ఎల్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



మడకశిరలో టిడిపి నాయకుల నివాళి



పుట్టపర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి



హిందూపురంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు